17 వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
30 ఆదివారం, జూన్ 2024 పేజీలు: 08

## ఎన్టీఆర్ భరోసా "పెన్షన్ల" పంపిణీకి సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జూలై 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సిద్ధంగా ఉండాలని.. జిల్లాలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్.. పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతోపాటు.. జేసీ గణేష్ కుమార్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, వివిధ

4లో

## అనుమతులు లేకుండా స్విమ్మింగ్ పూల్ ఎలా.?

**కనీస వసతులు అయినా లేవు కానీ రుసుము మాత్రం పక్కా...!!!**

**పట్టీ పట్టనట్లు ఉన్న మున్సిపల్ అధికారులు..!**

**అనుమతులు లేవు సరే లైఫ్ గాడ్స్ ఏరి....?**

**అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఎవరూ బాధ్యులు.?**

**ప్రభుత్వ రూల్స్ పాటించని స్విమ్మింగ్ పూల్ యజమాని**




జమ్మలమడుగు మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గ్రామ శివారులో (ప్రభుత్వ గర్ల్స్ కాలేజ్ పక్కన) ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ప్రైవేట్ వ్యక్తులు (అభిరుచి బిర్యానీ యజమాని ఉమా కాంత్) స్విమ్మింగ్ పూల్‌ను నిర్వహిస్తున్నారు. స్విమ్మింగ్ పూల్‌కు గత కొన్ని నెలలుగాలుగా ప్రజలు కొంత రుసుము చెల్లించి మరీ ఈత కొడుతున్న అధికారులు మాత్రం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. ప్రతి స్విమ్మింగ్ పూల్‌లో నలుగురు లైఫ్ గాడ్స్ ఉండాలి. అర్హత ఉన్న వాళ్ళని తీసుకోవాలి. ఇతర పరికరాలను ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్ లో జమ్మలమడుగులో రూల్స్ పాటించడం లేదని ఈత ప్రేమికులు అంటున్నారు. స్వి మ్మింగ్ పూల్ యజమానులు ఖచ్చితంగా రూల్స్ పాటించాలంటున ఈత ప్రియులు...


4లో

## అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వీడాలి

### కౌన్సిల్ సభ్యులను అధికారులు ప్రతి ఒక్కరు గౌరవించాలి

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వీడాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజురెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పుర పాలక సంఘం కార్యాలయం నందు కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో మెంబర్ గా ముందుగా బాధ్యతలు స్వీకరించారు. పలువురు కౌన్సిలర్లు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం తగదని, కౌన్సిల్ సభ్యులను అధికారులు గౌరవించాలని వివరించారు. పట్టణంలో పారిశుద్ధ్యం అద్వాన్నంగా ఉందని అధికారులు వెంటనే పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందని, అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిపిఒ మునిరత్నం పై పనితీరు సరిగా లేదని పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అతనిపై ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా 5 వార్డు కౌన్సిలర్స్ మురళిధర్ రెడ్డి, మహమ్మద్ గౌస్, ఇర్ఫాన్ భాషా, చరిత రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కమలా బాషా, టిపిఓ మునిరత్నం డబ్బులు ఇవ్వనిదే ఏ పని చేయడని వారు ఆరోపించారు. అక్రమంగా కట్టడాలు కడుతున్న వాటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇంతవరకు ఒక్క కట్టడాన్ని కూడా కూల్చి వేయలేన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గౌరవ కౌన్సిల్ సభ్యులు వార్డులో సమస్యల గురించి చెబితే అధికారులు వెంటనే స్పందించాలన్నారు. వాటికి పరిష్కార మార్గం చూడాలన్నారు. అధికారులు ప్రతి పనిని పరిశీలించి ఏది అవసరమైతే వెంటనే వాటిని పరిశీలించి ఆ సమస్యలు వెంటనే పరిష్కరిం చాలన్నారు. ప్రజల కోసం ప్రభుత్వము అధికారులు పనిచేస్తారన్నారు మున్సిపాలిటీ కూడా ప్రజా ప్రయోజనాల కోసమే పని చేయాలన్నారు సమావేశ భవనం రీ సౌండ్ వస్తుందని నీరు కారుతున్నాయని ఎందుకు సరిగా నిర్మించలేదని ఆయన అధికారం ప్రశ్నించారు పారిశుధ్యాన్ని మెరుగుపరి చేందుకు చెత్త కసువు వేసేందుకు స్థలాలను పరిశీలించాలన్నారు. గౌరవ కౌన్సిలర్లు ఏదైనా చెబితే అధికారులు ఫోన్ ఆఫ్ చేసుకోకుండా వెంటనే రిసీవ్ చేసుకోవాలన్నారు. వారి సమస్యల ను పరిష్కరించాలన్నారు. అవినీతి అధికారులపై ఏవైనా ఆరోపణలు రుజువులు ఉంటే వెంటనే తన దృష్టికి రాత మూలంగా తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వానికి తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మున్సిపాలిటీలో అవినీతి తావు లేకుండా పనులు చేయాలన్నారు. ఇకనైనా అందరూ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మాజీ కౌన్సిలర్ శ్రీరామ ఓబులేసు మరణానికి కౌన్సిలర్ అందరు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. అనంతరం పారిశుధ్యం విషయమై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఛైర్మన్లు బంగారు మునిరెడ్డి, ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




## స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుంది

### అన్ని పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ తప్పనిసరి

### స్కౌట్ విద్యార్థులు రోల్ మోడల్ గా ఎదగాలి

### రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి



రాయచోటి, మేజర్‌న్యూస్: స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాయచోటి లోని మండిపల్లి భవన్ లో శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా తనను కలిసిన అన్నమయ్య జిల్లా స్కౌట్స్ సెక్రటరీ, గైడ్ కెప్టెన్లతో ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ఆధారంగా స్కౌట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందుతుందన్నారు. తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్ తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూరతాయన్నారు. దీనితోపాటు

6లో

## జాతీయ లోక్‌అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం




కడప లీగల్ మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా వ్యాప్తంగా 22 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 6, ప్రొద్దుటూరు నందు 4, రాజంపేట నందు 1, రాయచోటి నందు 4, బద్వేల్ నందు 2, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, మైదుకూరు నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది. రాజంపేట మూడవ అదనపు జిల్లా కోర్టుకు సంబంధించిన కేసులు కడప ఆరవ అదనపు జిల్లా కోర్టు (ఫ్యామిలీ కోర్టు) బెంచ్ నందు నిర్వహించారు. రైల్వే కోడూరు కోర్టుకు సంబంధించిన కేసులు కడప ఎక్సైజ్ కోర్టు బెంచ్ నందు నిర్వహించారు. రాజంపేట మెజిస్ట్రేట్ కోర్టు, నందలూరు కోర్టుకు సంబంధించిన కేసులు కడప

6లో

# కంపు బాబోయ్ కంపు

## ఎర్రబల్లి ప్రజలు. పడుతున్నా ఇబ్బందులు



రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేట పరిధిలోని మన్నూరు ప్రధాన జడ్పీ హైస్కూల్ వెనక భాగంలో ఉన్న ప్రధాన రహదారి పక్కన గత వారం నుంచి మున్సిపాలిటీ అధికారులు చెత్త తొలగించలేదని ఎర్రవల్లి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం నుండి చెత్త తీయకపోవడం వలన విశేషణాలు సోకే ప్రమాదం ఉందని అక్కడ నివసిస్తున్న స్థానికులు వాపోయారు. ఎన్నిసార్లు మున్సిపాలిటీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని తెలియజేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చెత్త తొలగించాలని ఎర్రబెల్లి ప్రజలు కోరుతున్నారు.

# మోడీ, బాబు, జగన్ వల్లే పోలవరం ప్రశ్నార్థకం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రానికి వరప్రసాదిని లాంటి పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రశ్నార్థకం కావడానికి మోడీ, బాబు, జగన్ కారకులని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టని, ఇది పూర్తైతే 7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు లభిస్తుంద న్నారు. 23.50 లక్షల ఎకరాలు పాత ఆయకట్టు స్థిరీకరణ అవుతుందన్నారు. 450 గ్రామాలతో పాటు విశాఖ వాసులకు త్రాగునీరు, ఉక్కు కర్మాగారానికి నీరు అందుతుందన్నారు. 960 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తులసిరెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు కాంగ్రెస్ మానస పుత్రిక, అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అంజయ్య శంకుస్థాపన చేశారన్నారు. 2004 జులైలో కాంగ్రెస్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన మంజూరు ఇచ్చారన్నారు. 2004–14 మధ్య రూ. 5,136 కోట్లు రాష్ట్ర ఖజానా నుండి ఖర్చు చేసి 32 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే 2–3 ఏళ్లలో పూర్తి అయిండేదని, దురదృష్టవశాత్తు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చా యన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, కానీ మోడీ ప్రభుత్వం బాధ్యతారహితంగా, రాష్ట్ర ప్రభుత్వా నికి నిర్మాణ బాధ్యత అప్పగించిందన్నారు. కేంద్రం నిర్మించాల్సిన బాధ్యతను చంద్రబాబు ప్రభుత్వం తనమీద వేసుకోవడం తప్పు అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెప్పించుకోవడంలో విఫలమైందన్నారు. అలాగే రివర్స్ టెండర్ పిలిచి కాంట్రాక్టర్, సంస్థను తొలగించి జగన్ ప్రభుత్వం ఆలస్యం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకుని, నిర్ణీత కాల వ్యవధిలో నిర్మించాలని తులసిరెడ్డి సూచించారు.

# ద్విచక్ర వాహనంతో కారునుగుద్దిన యువకులు

పుల్లంపేట మేజర్ న్యూస్: పుల్లంపేటలో జాతీయ రహదారిపై మద్యం సేవించి సేవించిన ఇరువురు యువకులు అధిక వేగంతో నిలబడి ఉన్న కారును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన పుల్లంపేటలో చోటుచేసుకుంది.వివరాల్లోకెళ్తే కొప్పుల దినేష్ 25 సంవత్సరాలు మడగలం కిషోర్ 24 సంవత్సరాలు . వీరిది ఓబులవారిపల్లి మండలం అయ్యల రాచపల్లి రాసి పల్లి హరిజనవాడ. మీరు మీరు రాజంపేటకు పోయి వారి కార్యక్రమాలు చూసుకొని మద్యం సేవించి తిరిగి వస్తూ రాజంపేట దగ్గర ఎవరినో ఢీకొని వారు వెంబడించగా వారు ఎక్కడ పట్టుకుంటారో అని మితిమీరిన వేగంతో వచ్చి పుల్లంగేరు సమీపంలో నిలబడి ఉన్న అప్పయ్య రాజుపేట గ్రామానికి చెందిన పుల్లంపేట వైసిపి పార్టీఇంచార్జ్ సయ్యద్ ముస్తాక్ చెందిన కారును ఢీకొనడంతో కొప్పులదినేష్ కు కాలు విరిగి తలకు దెబ్బ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. మడగలం కిషోర్ స్వల్పంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పుల్లంపేట ఎస్సై రఘురాం తన సిబ్బందితో వెళ్లి గాయపడ్డ ఇరువురిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# విద్యాసామగ్రి వితరణ



కె.వి పల్లి మేజర్ న్యూస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి. కొత్తపల్లి నందు 7000రూపాయలు విలువ కలిగిన నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు విద్యార్థుల కు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు ఎంపీటీసీ సూర్యనారాయణ రెడ్డి ఎల్లారెడ్డి మాట్లాడుతూ మేము కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థుల మే మేము చదువుకునేటప్పుడు ఇన్ని సౌకర్యాలు ఉండేవి కావు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులకు తమ వంతు సహాయంగా నోట్ పుస్తకాలు పెన్నులు, పలకలు పంపిణీ చేయడం జరిగింది. పిల్లలందరూ కూడా ఉన్నత చదువులు చదివిపాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి –1 రెడ్డి బాష మాట్లాడుతూ ప్రభుత్వము అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. దాతలు కూడా ముందుకు వచ్చి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు కాబట్టి ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మండల. విద్యాశాఖాధి కారి–2 సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ అటు ప్రభుత్వము ఇటు దాతలు ముందుకు వచ్చి మీకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు కాబట్టి మీరు సెల్ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉంటూ మరింత బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అటు విద్యార్థులకు ఇటు తల్లిదండ్రులకు తెలియజేయ డం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బి.నాగమ్మ, యస్. ప్రసన్న లక్ష్మి, సర్పంచ్ రెడ్డయ్య, వెంకట రమణా రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్కవిత, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ముస్లిం నాయకులు



రాజంపేట,మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాజంపేట ముస్లిం మైనార్టీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. శని వారం స్థానిక మైనార్టీ కార్యాలయంలో మైనార్టీ నాయకులు షేక్ కరీం. షేక్ ఆరిఫ్. తుపాకుల భాష. అబూబకర్ మండెం. వారు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం వధూవరులు 10వ తరగతి ఉత్తీర్ణత నిబంధన పెట్టడం వల్ల అత్యధిక శాతం దుల్హన్ పథకం అనర్హుల య్యారనీ, 2019లో అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం దుల్హన్ పథకాన్ని అమలు చేయలేమని చేతులెత్తేసిన పరిస్థితులలో హైకోర్టులో వ్యాజ్యం వేసిన మానవ హక్కుల పరిరక్షణ సమితి న్యాయపోరాటం చేసి సాధించు కోవడం జరిగిందనీ, అన్నారు. 2014లో అధికారం లోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం 2015లో దుల్హన్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది 2015 నుండి 2019 వరకు మొత్తం48693మంది దుల్హన్ పథకం ద్వారా లబ్ధిపొందడం జరిగింది, దుల్హన్ పథకాన్ని పునరుద్ధరించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉపముఖ్య మంత్రి పవన్కళ్యాణ్కి, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఫారుఖ్కి ధన్యవాదాలు తెలియ జేశారు.

# ప్రయివేటు ఆసుపత్రులు వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తేవాలి

## కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: ప్రయివేటు ఆసుపత్రులు కూడా మెరుగైన వైద్యాన్ని పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి అన్నారు ఆమె భర్త, టిడిపి జిల్లా అధ్య క్షుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శనివారం నగరంలోని హొలిస్టిక్ హాస్పిటల్లో రోగులకు ఆక్సిజన్ అందించే రూంను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ నగరంలోని ప్రయివేటు ఆసుపత్రులు అడ్వాన్స్గా అత్యాధునిక పరికరాలు, యంత్రాలతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు అనంతరం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారని ఇప్పుడు కడుపలోనే ఇలాంటి వైద్యం అందించడం హర్షనీయమన్నారు కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్కుమార్, డాక్టర్ శరత్కుమార్, సిఈవో రఘురామిరెడ్డి, టిడిపి నాయకులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తాం

## ఎవరు అధైర్య పడవద్దు- రాబోవు రోజులు మనవే

## జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి





పులివెందుల మేజర్ న్యూస్ ఎవరూ అధైర్యపడొద్దు, రాబోవు కాలం మనదే, ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తామని, అందరము కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరం ఉన్నదని, ప్రతి కుటుంబంలో మనం చేసిన మంచి ఉంది, మనపట్ల ప్రజలకు విశ్వాసం ఉంది, భవిష్యత్ మనదే అని ప్రతి కార్యకర్తలు మనో ధైర్యాన్ని నింపిన వైయస్ఆర్సీపీ కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనో హర్ రెడ్డి నివాసంలో శనివారం జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ కౌన్సిలర్స్ కార్యకర్తలు, పలు నేతలతో మమేకమై అందరినీ పేరుపేరునా పలకరించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ అవినాష్ రెడ్డి ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడుతూ కౌన్సిలర్సు నాయకులు కార్యకర్తలు, ఎవరూ అధైర్యపడవద్దు, పార్టీ అండగా ఉంటుందని, అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని వివరిస్తూ, రానున్న కాలంలో ప్రతీ కార్యకర్తకు తనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైయస్ అవినాష్ రెడ్డి భరోసాన్ని నింపుతూ, జగనన్న చెప్పిన మంచి పనులన్నీ చేశాం, మనం చేసిన మంచి ప్రతీ కుటుంబంలో ఉంది, అందుకే ప్రజలకు మన పైనే విశ్వాసం ఉందని, నిరంతరం ప్రజా శ్రేయస్సుకు అనుగుణంగా అడుగులు వేయాలని శ్రేణులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందులలోని ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెబెర్స్, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలకు నేతలు పాల్గొన్నారు

# వికలాంగులకు రూ. 6వేలు పెంచిన ఘనత కూటమిదే



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఎన్డీఏ కూటమి వికలాం గులకు 6000 పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ తెలిపారు శనివారము వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సీకే దీన్నే మండలం ప్రెస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు 6000 పెంచిన ఘనత ఎన్డీఏ కూటుమి నారా చంద్రబాబునాయుడు పవ న్ కళ్యాణ్ బిజెపి మందకృష్ణ మాదిగ వలన వికలాంగులకు వృద్ధులకు వితంతు వులకు ఇజ్రాయులకు 4000 నుంచి 6000 పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం ది కావున ఒకటో తారీఖున రాష్ట్రవ్యాప్తంగా దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వము తీసు కున్నది ప్రతి ఎమ్మెల్యే కూడా మా పండగను జయప్రదం చేయాల్సిందిగా కోరుచున్నాం

# షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసే దగ్ధం



సిద్ధవటం, మేజర్ న్యూస్ రెక్కాడితే గాని డొక్కాడని ఓ నిరుపేద కుటుంబంకు చెందిన పూరి గుడిసె దగ్ధం అవడంతో నిరాశరాయు లయ్యారు. సాయంత్రం ఒక్కసారిగా సిద్ధవటం మండలం రామస్వామి పల్లెలో భారీ ఈదురు గాలులతో ఒక్కసారిగా విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో నిరుపేద ఎస్టీ కుటుంబానికి చెందిన యాకసిరి సుబ్బమ్మ నివాసమున్న పూరే గుడిసె అగ్నికి ఆహుతి అయిపోయింది. నిత్యా వసర వస్తువులు ఇతర సామాగ్రి బూడిద పాలు కావడంతో ఆ నిరుపేద కుటుంబం లబోదిబోమంటున్నారు.శనివారం సిద్ధవటం మండల తాసీల్దార్ మురాద్వాలీ ఆదేశాలతో వీఆర్వో నాని ఆ ప్రదేశాన్ని పరిశీలించి బాధితుల కుటుంబానికి జరిగిన నష్టాన్ని పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తామని ఆయన అన్నారు.బాధితురాలు యాకసిరి సుబ్బమ్మ మాట్లాడుతూ మాకు అధికారులు అన్ని విధాల ఆదుకోవాలని కట్టుబట్టలతో ఉన్నామని అగ్నికి అన్ని ఆహుతి అయిపోయాయని స్వచ్ఛంద సేవా సంస్థలు ఇతర ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని తెలియజేశారు.

# పునీత చిన్నప్పగారి దేవాలయ మహెూత్సవము



కలసపాడు మేజర్ కలసపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో ఉన్న పునీత రాయప్ప చిన్నప్పలగారి ఆలయ మహెూత్సవ వేడుకలను విచారణ గురువు ఫాదర్ గొల్లపల్లి చిన్నప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా మహాగణత వహించిన పోరుమామిళ్ల డీలరి గురువులు రేవిడెండ్ ఫాదర్, జాల విజయభాస్కర్, మరియు బద్వేల్ విచారణ గురువులు, విజయరావు ఆధ్వర్యంలో దివ్యబలి పూజ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ అపోస్తుల లో ముఖ్యులైన పౌలు రాయప్పలు ఆధ్యాత్మికంగా క్రీస్తు ప్రభువుకు దగ్గరై వీరికి అన్ని విధాలుగా ముందస్తు జ్ఞాపకశక్తిని భగవంతుడు దయచేశాడని తెలియజేశారు. అలాంటివారిని ఈరోజు స్మరించుకోవడం మనం చేసుకున్న పూజాఫలం అని అన్నారు దివ్య బలి పూజ అనంతరం గురువులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా విచారణ గురువులు తా సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన శేఖర్ వారి శిష్య బృందంతో చెక్కభజన కోలాటాన్ని వీనుల విందుగా అలరింపజేశారు. కార్యక్రమంలో డీజీఎం సుధాకర్, వరికుంట విచారణ, గురువులు ఫాదర్ జయరాజ్, కలసపాడు విచా రణ గురువులు టేకురుపేట విచారణ గురువులు ఫాదర్ అనిల్, అక్క రెడ్డి పల్లి విచారణ గురువులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు ఈ కార్య క్రమంలో దివ్యబలి పూజకు ఉపదేశి జోసఫ్ ఆధ్వర్యంలో చక్కటి ఆధ్యాత్మిక గీతాలను అలరింపజేశారు.

# చట్టాలపై అవగాహన అవసరం



పీలేరు మేజర్ న్యూస్ శనివారం సివిల్ రైట్స్ డే నీ ఆగ్రహారం పంచాయతీ అరేంవారిపల్లి ఎస్టీ కాలనీ నందు ఎంపీడీవో ఉపేంద్ర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ కాలనీవాసులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి ఇంటి నిర్మాణ పనులు పూర్తి కావస్తున్న ఇంతవరకు బిల్లులు మంజూరు చేయలేదని సంబంధిత అధికారులు స్పందించి కాలనీవాసులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ కాలనీ నందు రెండు వీధులకు కరెంట్ లైను లేక కటిక చీకటిలో కాలనీవాసులు భయభ్రాం తులతో జీవిస్తున్నారని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రెండు వీదులకు కరెంట్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీవాసులు ఎవరైనా మరణిస్తే చెరువు గడ్డన వేసి కార్యక్రమాలు చేస్తున్నారని కావున స్మశానాన్ని వాటిక కు స్థలాన్ని చూపించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కాలనీలో ఒక వీధికి పూర్తిగా రోడ్డు వేయకుండా, ఇంకొక వీధిలో వీధికి సగ భాగం వరకు రోడ్డు వేసి మిగతా భాగం ఎందుకు వెయ్యలేదని సంబం ధిత అధికారులపై ఈయన మండిపడ్డారు.మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ మాట్లాడుతూ నీటి సమస్య ఉన్నందున కాలనీ సమీపంలో ఉన్న బోర్ కి మరమ్మతులు చేసి కాలనీలోకి పైప్ లైన్ ఏర్పాటు చేసి సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ పంచాయతీలో ఎస్టీ కాలనీ ఉందా అని ఎవరు గుర్తించడం లేదని, ఎవరికి తెలియదని కాలనీకి చెంచులక్ష్మి కాలనీగా నామకరణం చేయాలని, ఇండ్లు లేని వారికి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. మంగళవారం తహసిల్దార్ తో చర్చించి సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి కాలనీ వాసుల సమస్యలను పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్ రెడ్డి , ఎస్ఐ-2రమణ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ శ్రీరాములు నాయక్, ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ బాలాజీ నాయక్ వెలుగు ఏపిఎం లక్ష్మణ రెడ్డి, విఆర్ఓ కౌశిక్ అధికార యంత్రాంగం, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు కృష్ణయ్య, ఎర్రబెల్లి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు గండికోట వెంక టేష్, మాల మహానాడు నాయకులు గట్టప్ప, ఆనంద, జాస్ నాయకులు రెడ్డయ్య పాల్గొన్నారు.

# రేపు శాసనసభ్యునిచే పెన్షన్లు పంపిణీ

కె.వి పల్లి మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా జూలై ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకు సచివాలయ సిబ్బంది ద్వారా గతంలో 3000 తీసుకున్న ప్రతి పెన్షన్ దారునికి ?7,000 శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. కెవిపల్లి మండలంలోని 7020 మందికి 4,740,2000 రూపాయలు పీలేరు మండలంలో 9864 మందికి 690,00000 పంపిణీ చేయనున్నారు.

# శ్రీ కోదండరామ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు





ఒంటిమిట్ట మేజర్ న్యూస్ రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో శనివారం సందర్భంగా టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేకువ జామున శ్రీ కోదండ రామ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ పర్యవేక్షకులు స్వామివారి స్నపణ కార్యక్రమాలకు కావలసిన పూజ సామాగ్రి చేత పట్టుకొని బాజా భజంత్రీలతో, మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రదక్షణ గావిస్తూ అంతరాలయంలోకి ప్రవేశించారు. అనంతరం ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో శ్రీ సూక్త, పురుష సూక్త, లక్ష్మీ సూక్త, విష్ణు సూక్త ప్రకారంగా వేదమంత్రాలతో శ్రీ సీతారామ లక్ష్మణ మూలవరులకు శాస్త్రోక్తంగా శుద్ధోదక స్నానం పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో, పలు రకాల కనక భూషణ పుష్ప తరువులతో దేదీప్యమానంగా అలంకరించి ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యాలు కల్పించారు. అష్టోత్తర శతనామాల కుంకు మార్చనలతో స్వామివారిని కీర్తించి ధూపదీప నైవేద్య మంగళహారతులలో నీరాజనాలు పలకడం జరిగింది. శనివారం కావడం చేత పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అర్చకులు స్వామి వారికి నిర్వహించే స్నపన పూజా కార్యక్రమాల్లో పాల్గొని తరించి వారి వారి గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ మంతా రామ నామ సంకీర్తనలతో మార్మోగింది. అనంతరం భక్తాదులు టీటీడీ వారు భక్తుల యొక్క విరాళాలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# కోళ్లబైలు కాలనీలో రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు భూకబ్జా

– కబ్జాదారులపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వినతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం, బికేపల్లి రెవెన్యూ పంచా యతీ కోళ్లబైలు కాలనీలో 10 లెటరులో 20.47 ఎకరాల ప్రభుత్వ గయాల భూమిని భూకబ్జాదారుల నుండి కాపాడాలని జిల్లా జాయింట్ కలెక్టరును సిపిఐ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి మాట్లాడుతూ మదనపల్లి మండలం బికేపల్లి రెవెన్యూ పంచాయతీ కోళ్లబైలు కాలనీలో 10 లెటర్ లో 20.47 ఎకరాల ప్రభుత్వ గయాల భూమి ఉందని,కోట్ల రూపాయల విలువచేసే ఈ ప్రభుత్వ భూమి పూర్తిగా కబ్జా జరుగుతోందన్నారు.10వ లెటర్లో 20.47 ఎకరాల భూమిని 515, 516, 517 సర్వే నెంబర్లను సబ్ డివిజన్ చేశారని,516, 517 సర్వేనెంబరులో 2.15 సెంట్లు వంక పరంబోకు స్థలాన్ని కొంతమంది భూకబ్జాదారులు గత రెండు నెలలుగా ఈ 517 సర్వే నెంబరు పూర్తిగా కబ్జాల చేసి పునాదులు నిర్మిస్తున్నారని,పునాదులు నిర్మించి లక్షల రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటు న్నారని,ప్రభుత్వ భూములు కబ్జాలు జరుగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు ఎవ్వరు కూడా పట్టించుకున్న పరిస్థితి లేదు.స్థానికంగా ఉన్న ప్రజలు ప్రభుత్వ భూమిని కాపాడే ప్రయత్నం చేసిన, కబ్జాదారులను ప్రశ్నించిన,కబ్జాదారులు స్థానిక ప్రజలపైన దాడులకు దిగడం బెదిరించడం జరుగుతున్నాయి.ఈ క్రమంలోనే మదనపల్లిలో క్రైమ్ రేటు కూడా పెరుగుతుందన్నారు.కబ్జాలకు పాల్పడిన వారిపైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజక వర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు,సురేష్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మూడు మండలాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్

నందలూరు మేజర్ న్యూస్ నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ, అరవపల్లి లోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దివంగత తుంటి యానాదయ్య, సరోజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తుంటి నందా యాదవ్ ఆధ్వర్యంలో నందలూరు ప్రీమియర్ లీగ్ 9 వ సీజన్ నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల స్థాయిలో హార్ట్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ జూలై 5 వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ పల్లె గ్రీష్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల టీంలు 1300/- రూపాయలు తమ ఎంట్రీ ఫీజును చెల్లించి జూలై 3 వ తేదీ లోపు జట్ల యొక్క వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన వారికి మొదటి బహుమతి కింద 40 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి కింద 25 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.,ఆసక్తి గల టీంలు 9000527227, 9676334033, ఈ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రమాణం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పండుగ వాతావరణంలో మదనపల్లి మున్సిపాలిటీ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాష ప్రమాణ స్వీకారం చేశారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్బంగా పట్టణంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తెలుగు యువత పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. పాదయాత్రగా మునిసిపల్ కార్యాలయం వద్దకు చేరుకొన్న ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశ మందిరంలోకి టిడిపి నాయకులు సాదరంగా ఆహ్వానించగా మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్లు మరియు కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి శాలువ,పూలమాల,పుష్ప గుచ్చాల తో సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు కౌన్సిలర్లు చైర్మన్లు కేవలం పదవులకే పరిమితమయ్యారే కానీ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టే అవకాశం దక్కలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక కార్యదర్శి వద్దే నిలుపుకోవటం వల్ల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావడం కోసం ఈ విషయాలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. మదనపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి ఏకైక లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా 500 నుండి వెయ్యి కోట్లతో ఫ్లైఓవర్లు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు.అర్హులైన పేదలకు సొంత నివాస స్థలాలను కేటాయిస్తామని స్పష్టత నిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మునిసిపల్ అధికారులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఏరువాక గంగమ్మ దర్శించుకున్న టిడిపి ఇన్‌చార్జి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మున్సిపాలిటీ పరిధిలోని నడివూరులోని రామాలయంలో సీతా రాములను దర్శించు కుని, వలస పల్లె రోడ్డులో వెలసిన ఏరువాక గంగమ్మ 27వ వార్షికోత్సవం సందర్భంగా జమ్మలమడుగు నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు నువ్వే సుబ్బరామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయునికి సన్మానం



సుండుపల్లె మేజర్ న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండు పల్లి నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యునిగా పనిచేస్తూ రేపు పదవీ వివరణ చేయబోతున్న శ్రీ మేకల రామచంద్రయ్యకి ప్రధానో పాధ్యాయులు వి.జయన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పిల్లలు ఘనంగా సన్మానించారు 40 సంవత్స రాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యావంతులని అద్భుతంగా తీర్చిదిద్ది పదవీ విరమణ చేస్తున్న రామ చంద్రయ్య ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని వక్తలు కొనియాడారు ఆయన శేష జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బోధనే తర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చీనీ రైతులు కుదేలు

## తొండూరు మండలంలో దాదాపు 7500 ఎకరా చినిపంట సాగు

తొండూరు, మేజర్‌న్యూస్: తొండూరు మండలంలోని రైతులు తమ పరిస్థితి దయనీయంగా మారిందని చీనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొండూరు మండలంలో దాదాపు 7500 ఎకరాలు చీనీ పంట సాగులో ఉందని వ్యవసాయ అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏడాది ఫ్రిభవరిలో ప్రారంభమై జూన్,జూలై నాటికి చీనా కాయల కోతలు ముగుస్తాయి. ఈ సీజన్లో ప్రతిరోజు మార్కెట్లో 300 టన్నుల నుంచి 400 టన్నుల వరకు విక్రయాలు జరుగుతాయి అదేవిధంగా పులివెందుల మార్కెట్ స్థానికంగా తోటల వద్ద రైతులు మరొక 300 టన్నుల కాయలను వ్యాపారస్తులు కొనుగోలు చేసి ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, నాగపూర్, హైదరాబాద్, బెంగళూరు, రాజస్థాన్ రాష్ట్రాలకు తరలించేవారు. అయితే ఈ ఏడాది ఎండలు అధికమైనప్పటికీ ధరలు మాత్రం పెరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి కష్టపడిన పంటకు దిగుబడి వచ్చే సమయంలో ధరలు లేకపోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది గడిచిన 20 రోజుల నుంచి పులివెందుల మార్కెట్లో టన్ను గరిష్టంగా రూ, 15 వేల నుంచి రూ, 20 వేల లోపు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. కాయలకు రవాణా కోత కూలీలు కమిషన్ అందులోనే చెల్లించాల్సి ఉంది మార్కెట్లో స్థానిక వ్యాపారం తోనే వ్యాపారాలు జరుగుతుండడంతో ఆశించిన స్థాయిలో ధరలు వేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి అదేవిధంగా ప్రముఖ కంపెనీలు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారస్తులు రాకపోవడం పట్ల రైతులకు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారస్తులు ప్రముఖ కంపెనీలు వస్తేనే మంచి ధరలు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా పాలకులు అధికారులు చర్యలు తీసుకోవాలని చీనీ రైతులు కోరుతున్నారు మహారాష్ట్ర కాయల ప్రభావం మహారాష్ట్రలో ఏడాది చీని కాయలు దిగుబడి అధికంగా ఉందని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. ప్రతి ఏడాది ఇదే సమయంలో టన్నుకు 35 వేల నుంచి 40 వేల వరకు ధరలు పలుకుతుండేవి ఈ ఏడాది ధరలు పెరగకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు తెగుళ్లతో మరోవైపు ఇబ్బందులు ఇటీవల కాలంలో చీనీ తోటలకు తెగుళ్లు అధికమయ్యాయి వాటి నివారణకు క్రిమిసంహారక మందులు అధికంగా కొట్టాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు ముఖ్యంగా పులుసు పురుగు బంక వేరుకుళ్ళు వంటి తెగుళ్ల కారణంగా చెట్లు నిట్ట నిలువుగా ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వేలాది రూపాయలు చెల్లించి క్రిమిసంహారక మందులు వాడుతున్న ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు పెరిగిన పెట్టుబడి ఇటీవల చీనీ తోటలకు సాగుకు పెట్టుబడి పెరిగింది ముఖ్యంగా ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చు అధికమైంది ఈ కారణంగా టన్ను చీని కాయలు రూ, 40 వేల నుంచి రూ, 50వేలు ఉంటేనే గిట్టుబాటు అయ్యే అవకాశం ఉంది కావున ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలి సూటు కమిషన్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చీనీ కాయలకు టన్నుకు రూ, 50వేలు తీసుకున్నప్పుడే రైతులకు గిట్టుబాటు అవుతుంది ఇటీవల పంట సాగుకు వ్యయం పెరిగింది కావున పులివెందుల మార్కెట్ కు ప్రముఖ కంపెనీలను ఆహ్వానించి రైతులకు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని చీనీ రైతులు కోరుతున్నారు.



## శ్రీ అచలానంద ఆశ్రమం సందర్శించిన మాజీ మంత్రి డియల్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని తోట్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ అచలానంద ఆశ్రమాన్ని మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి ఆయన సతీమణి సందర్శించారు. ప్రాంగణంలో ఉన్న శ్రీ శ్రీ అచలానంద స్వామి సమాధిని దర్శించుకున్నారు. అక్కడే ఆశ్రమ నిర్వాహకులు ఏర్పాటు చేసిన గోవింద మాంబ ప్రసాద శాలలో భోజనం చేశారు. ఈ ప్రసాదశాలలో మూడు పూటలా వేలాది మీద భక్తులకు భోజనం సదుపాయం కల్పిస్తారు. ఆశ్రమ మఠాధిపతి శ్రీ విరజానంద స్వామిని దర్శించుకున్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం చరిత్ర గురించి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డిని టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి అనుచరులు పోలి రెడ్డి ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి బోలా శ్రీనివాసులు అరవ రఘురామయ్య ఆవుల దస్తగిరి చలపతి నారాయణ తదితరులు సన్మానించారు.

## రైల్వే కోడూరు అభివృద్ధే మా ఆశయం

### ఇన్‌చార్జ్ రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ముఖ్యమని టిడిపి ఇన్‌చార్జ్ రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని రాఘవ రాజుపురం వద్ద ఉన్న టిడిపి కార్యాలయము నందు ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల విజయవాడలోని సెక్రటేరియట్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ మినిస్టర్ పవన్ కళ్యాణ్‌లను ప్రత్యేకంగా కలిసి రైల్వేకోడూరు అభివృద్ధి పై దాదాపు అరగంట పాటు చర్చించినట్లు వారు వెల్లడించారు. ముఖ్యంగా గాలేరు నగరి, బైపాస్, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను అలాగే కోడూరు, వెంకటగిరి రోడ్డు నిర్మిస్తామని వేగవంతంగా పూర్తి చేసేందుకు శ్రీకారం చుట్టినట్టు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదర్శ నియోజకవర్గంగా రైల్వేకోడూరును తీర్చిదిద్దడమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఎవరు ఎన్ని అనుకున్నా విజయ బావుట ఎగురవేసి అభివృద్ధి చేసి చూపించి ప్రజల మన్నలను పొందుతామని వారు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో రాజకీయాలకు తావు లేకుండా పార్టీలకు అతీతంగా పనిచేసి రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచుతామని వారు అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు కట్టించే దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల అవసరాలను తీరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో పాటు ముక్కా సాయి వికాస్ రెడ్డి, కట్టా గుండయ్య నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ రాజు,గడికోట సుబ్బరాయుడు, చెన్నరాజు పోడు చిన్నమని, క్రైస్తవ యువజన సంఘం పాలెం భాను,రత్నం, సాల్మన్‌లు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా స్విమ్మింగ్ పూల్ ఎలా.?

మొదటిపేజీ తరువాయి



**అవాంఛనీయసంఘటనలు జరిగితే ఎవరు బాధ్యులు.?**

జమ్మలమడుగు అభిరుచి హొటల్ యజమాని ఉమాకాంత్ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పుల్ ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే ఎవరూ బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. పలువురు జమ్మలమడుగు నగర ప్రజలు.

**అనుమతులు లేవు సరే లైఫ్ గాడ్స్ ఏరి ?**

ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు సరే పలువురు ఈత రానివారు పిల్లల సైతం గంటలు తరబడి ఈత కొడుతున్నారు ఈనే పథ్యంలో ఏదైనా ప్రమాదం జరిగి స్విమ్మింగ్ పూలులో పిల్లలు, ఈతరాని వారు మునిగితే త్వరగా స్విమ్మింగ్ పూల్ లోకి దూకి ప్రాణాలు రక్షించాల్సిన సేఫ్ గార్డ్స్ (లైఫ్ గాడ్స్ స్విమ్మింగ్ డ్రెస్ వేసుకొని ఉండే గాడ్స్) లేకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వహించడం ఏంటని పలువురు ఈత ప్రేమికులు అడుగుతున్నారు.

**కనీస సౌకర్యాలు లేవు కానీ రుసుము మాత్రం పక్కా**

ఎలాంటి అనుమతులులేకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వహిస్తున్న నిర్వాహకుడు స్విమ్మింగ్ ఫూల్ చేసేవారికి మూత్రశాలలు, వాష్‌రూమ్స్, నిర్మించిన తర్వాతనే సిమ్మింగ్ పూల్‌ను నడిపించాలి కానీ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా అరకొర వసతులతో నిర్వహించడం ఏంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్మ సంబంధిత వ్యాధులు రాకుండా ఉండేందుకు కెమికల్ వాటర్‌లో కాళ్లు కడుక్కొని స్విమ్మింగ్ పూల్ లోకి దిగే బేషన్స్ ఏర్పాటు చేయకుండా నేరుగా ఈత కొట్టే వారిని స్విమ్మింగ్ పూల్ లోకి దింపడం నిర్వాహకులకు తగదని జమ్మలమడుగు పట్టణ నగరవాసులు హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి స్విమ్మింగ్ పూల్ నిర్వహణ అనుమతులపై ఆరా తీస్తారా లేక ప్రజల ప్రాణాలు గాలికి వదిలేస్తారా....!!అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలి.

## ఎన్టీఆర్ భరోసా "పెన్షన్ల" పంపిణీకి సిద్ధంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం కావాలన్నారు. ఒకటో తేదీనే 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని, ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జూలై 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని ఆదేశించారు. పంపిణీ కార్యక్రమంపై.. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. నియోజకవర్గ అధికారులు పెన్షన్ల పంపిణీని ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం బ్యాంకుల నుంచి అవసరమైన నగదు పూర్తిగా విత్ డ్రా చేసుకుని పాయింట్ పర్సన్ లకు అప్పగించాలన్నారు. పెన్షన్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## మదనపల్లిలో తెలుగు తమ్ముళ్ల భారీ బైక్ ర్యాలీ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రమాణం చేసిన వేళ శనివారం టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం నేతృత్వంలో నీరుగట్టువారి పల్లి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది టిడిపి కార్యకర్తలు ఈ బైక్ ర్యాలీకి తరలివచ్చారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ ఇకపై మదనపల్లి మున్సిపాలిటీలో షాజహాన్ బాషా ముద్ర ఉంటుందన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి ఆయన కృషి చేస్తారన్నారు. 15 ఏళ్ల తర్వాత మదనపల్లిలో టిడిపి గెలవడం ద్వారా షాజహాన్ బాషా చరిత్ర సృష్టించారని,దీంతో టిడిపి శ్రేణుల ఆనందానికి అవధులు లేవన్నారు. నీరుగుట్టువారిపల్లిలోని అన్ని వార్డుల్లో టిడిపికి మెజార్టీ రావడం గర్వకారణమన్నారు. యువకులు స్వచ్ఛందంగా బైక్ ర్యాలీకి తరలివచ్చి ఎమ్మెల్యే జహాపై తమ అభిమానాన్ని చాటుకున్నారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మదనపల్లి అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో మాజీ రామిశెట్టి ఆంజనేయులు,గంగారపు రామ్మూర్తి నాయుడు,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జహాకి గజమాలతో స్వాగతం పలికిన కౌన్సిలర్ తులసి రామకృష్ణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే షాజహాన్ బాషా శనివారం మదన పల్లి మున్సిపాలిటీ ఎక్స్ ఆఫీసియో మెంబరుగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా 20వ వార్డ్ టిడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఎమ్మెల్యేకి వేసి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ ఈరోజు మదనపల్లి పట్టణ ప్రజలకు పండగ రోజు అన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మునిసిపల్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా షాజహాన్ బాషా ప్రమాణం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సారథ్యంలో మదనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయ నిస్తుందన్నారు.మదనపల్లికి పూర్వ వైభవం, మహర్దశను తీసుకురావడా నికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా శక్తి వంచన లేకుండా పనిచేస్తారని కితాబు నిచ్చా రు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు ఎమ్మెల్యేగా విజయం సాధిం చడం మన అదృష్టమన్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాల యం పసుపుమయంగా మారడంతోపాటు, ఎమ్మెల్యే షాజహాన్ భాష నాయ కత్వం వర్ధిల్లాలని మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మార్పురి నాగా ర్జున బాబు, గంగారపు రామ్మూర్తి నాయుడు, నాదెళ్ల విద్యాసాగర్, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప,మోడెం సిద్ధప్ప, రామిశెట్టి ఆంజనేయులు, రామిశెట్టి నీలకంఠ, పఠాన్ ఖాదర్ ఖాన్, 31వ వార్డు తమ్మిశెట్టి రామకృష్ణ, కంచర్ల మల్లి కార్జున నాయుడు, జోళపాలెం దేవేంద్ర (చిన్ని), గురునాథ్‌యాదవ్ (చిప్పిలి), షంషీర్, ప్రభాకర్, దుబ్బిగాళ్ల భాస్కర్, వేమయ్య, గిరీష్‌కుమార్ పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన అమీర్ బాబు



కడప అర్బన్ మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్‌ను ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విఎస్ అమీర్ బాబు శని వారం విజయవాడలో మర్యాద పూర్వకం గా కలిశారు యువగళం పాదయాత్ర చేసి పార్టీని నడిపించే యువ నాయకుడు లోకేష్ అని కొనియాడారు మంగళగిరి లో విజయాన్ని సాధించినందుకు అమీర్ బాబు లోకేష్‌కు అభినందనలు తెలియ జేశారు ఎన్నికల ముందు తాను కూడా జిల్లా అంతటా ప్రచారం తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని లోకేష్ కు వివరించడం జరిగిందని చెప్పారు

## ఎస్ఆర్ఐటి కళాశాల విద్యారులు ఉద్యోగాలకు ఎంపిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండల పరిధిలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్సి ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉద్యోగా లకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి పేర్కొ న్నారు. కళాశాలలో శనివారం విశాఖపట్టణానికి చెందిన ప్రముఖ కంపెనీ టాలెంట్ రెడ్ వారు 2020-24 విద్యా సంవత్సరంలో బిటెక్ మరియు ఎంబిఏ పాసైన వారికి బిజినెస్ డెవలెపేమెంట్ అసోషియేట్, లీడ్ జనరేషన్ ఉద్యోగాల కొరకు వర్చువల్‌గా నిర్వహించిన ఇంటర్వ్యూలలో సిఎస్ఈ నందు మౌనిక, శ్రావణి, నాగార్జున, లహరి, ఈసిఈ లో షేక్ ఇమ్రాన్ బాష, కౌసల్య, ఈఈఈ నందు జమిరా బాష, చంద్ర ప్రశాంత్, వెంకట మంజు నాథ, సివిల్ లో షేక్ మహమ్మద్ షమీర్, మరియు ఎంబిఏ నందు శరతికుమార్‌లు ఉద్యోగాలు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి ఏడాదికి 3.6 లక్షల వేతనం ఇవ్వబడుతుందని ట్రైనింగ్, ప్లేస్మెంట్ ఆఫీసర్ సునిల్ తెలిపారు. మొత్తం 11 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలియ జేశారు. ఈ సందర్భముగా ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమారరెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడిలు ఉద్యోగాలు సాధించిన వారివి అభినందించారు.

## ఉప్పలపాడు అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న భూపేష్ రెడ్డి



మైలవరం మేజర్ న్యూస్ మైలవరం మండల పరిధిలోని గొల్లపల్లి దగ్గర ఉన్న ఉప్పల పాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేసిన జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ టిడిపి ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలక్షన్లకు ముందు ఏవైతే సూపర్ సిక్స్ పథకాలు విడుదల చేశారో ప్రజలకు చెప్పినట్టుగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయన చెప్పినట్టు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఐదు ఫైళ్లపై తొలి సంతకాలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. మన జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని చెప్పారు. మైలవరం మండలం పెద్ద కోమెర్ల గ్రామం నాయకులు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని 1001 టెంకాయలు కొట్టి అభ యాంజనేయ స్వామికి ముక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వేంపాలాకు సూర్య పెద్దిరాజు యాదవ్ లాయర్ (వద్దిరాల) సింగన పల్లె నీల కంఠారెడ్డి, అల్లంరాజు గంగాధర్ యాదవ్, వేంపలకు బాలరాజు యాదవ్, శట్కారీ లక్ష్మీనారాయణ యాదవ్(ట్రాక్టర్) దేవగుడి కుటుంబ చిరకాల వీరాభి మాని షట్కారి ఓబులేష్ యాదవ్ (హైబ్రేడ్) రామచంద్రాయ్య పల్లె గోపాల్ యాదవ్.మైలవరం మండల కూటమి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ రూరల్: ఇటీవల 2024 సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన చదిపి రాళ్ల ఆదినారాయణ రెడ్డిని ఆయన స్వగ్రామం దేవగుడి గ్రామమునందు కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించడం జరిగింది. జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన ఎస్సీ పథకాలను తిరిగి పునరుద్ధరించి కొనసాగించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం ఎస్సీ వర్గీకరణ చేపట్టేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి వై.చిన్నయ్య, ఎమ్మెస్పీ జిల్లా నాయకుల సుబ్బగాళ్ళ నరసింహులు, బొంతల ఓబులేసు, రాంపుల్లయ్య, రామచంద్రుడు, సుబ్బ రాయుడు, ఎమ్మార్పీ ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు డి. దస్తగిరి, పట్టణ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, మైలవరం మండల ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు ఆటోమునిస్వామి, పొన్న తోటరాయుడు, చందు, రామచంద్రుడు పాల్గొన్నారు.

## మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు ఎన్టీఆర్ చిత్రపటం ఏర్పాటు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి మున్సి పల్ కౌన్సిల్ హాల్ నందు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు భారీ చిత్ర పటాన్ని 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్య కర్తలు సంబరాలు చేసుకున్నారు.ఇందులో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి రామకృష్ణ ఆచారి,గంగారపు రామ్మూర్తి నాయుడు, రామిశెట్టి ఆంజనేయులు, వెంకటరమణారెడ్డి, జెసిబి మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణ,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),నాదెళ్ల అరుణ్ తేజ,పఠాన్ ఖాదర్ ఖాన్,నిస్సార్ అహ్మద్, శ్రీనాథ్ రెడ్డి, భాస్కర్, సురేష్ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి,గంగారపు రామ్మూర్తి నాయుడులు మాట్లాడుతూ మదనపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం టిడిపి నాయకులు, కార్యకర్తలకు గర్వకారణమన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన గుత్తికొండ త్యాగరాజు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మంగళ గిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం లో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు, ఎక్సైజ్ అండ్ గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్రని అన్న మయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు శనివారం రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి ముత్తుకూరు మౌలతోపాటు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగరాజు మాట్లాడుతూ ఏపీ మంత్రి మండలి యువకులతో ఉరకలెత్తుతోందన్నారు. ఇక రాష్ట్రం అభివృద్ధిలో పరు గులు పెడుతుందని స్పష్టం చేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని వారిని కోరమన్నారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన అంతమై, సంక్షేమ పాలన ప్రారంభమైందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలయికలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## త్వరలో పీలేరు ను మున్సిపాలిటీ చేస్తా

### ఎమ్మెల్యే నల్లారి కిషోర్



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు గ్రామపంచాయతీని త్వరలో మున్సిపాలిటీ గా చేస్తానని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణంలో మండల స్థాయి కార్యకర్తల నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీలేరు జనాభా సుమారు 70000 మంది ఉన్నారని ఇంది రమ్మ కాలనీ, బోడుమల్లు వారి, పల్లి కొత్తపేట , వేపుల బైలు గ్రామాలు కలుపుకుంటే జనాభా లక్ష దాటుతుందని ఆయన తెలిపారు. నా గెలుపుకు కృషిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, మదనపల్లి రోడ్డు పరిశ్రమ వాడకు కేటాయించిన జాగాలో తిరుపతి రోడ్డు లో ఇచ్చిన జాగాలపై ఇతర మండలాలకు చెందిన అధికారులచే సర్వే చేయిస్తానని వైసీపీ నాయకులు జాగాలను ,భూములను, ఆక్రమించుకుని అమ్ముకున్నారని వాటిని కూడా వదలను అని గత ఐదు సంవత్సరాలు పాలనలో నేను నాతో పాటు కార్యకర్తలు ఎంతో ఇబ్బంది పెట్టారని అయినను నేను ధైర్యంగా వాటిని ఎదుర్కొన్నానని అప్పట్లో నాకు గన్ మెన కావాలని అడగలేదని నా కార్యకర్తలే నాకు గన్మెన్ లోని ప్రస్తుతం ఓడిపోయిన నాయకులు గన్మెన్ కావాలని కోర్టుకు వెళ్లారని ముందు నుంచి వారు చేసిన అరాచకాలకు భయపడి కోర్టును ఆశ్ర యించారని ఆయన తెలిపారు. మీ అందరి సహాయ సహకారాలతో నేను గెలిచానని ఐదు సంవత్సరాలు నాకు ఎన్నికలతో పనిలేదని ఒక సంవత్సరం తర్వాత పంచాయతీ మండల పరిషత్ ఎన్నికల రానున్నాయని గ్రామాలలో కార్యకర్తలు నాయకులు ఉంటూ వారికి కావాల్సిన సహాయ సహకారాలను అధికారుల ద్వారా చేయించాలని గత పాలనలో నాయకులు చేసిన తప్పుడు పనులను మీరు చేయకూడదని కిషోర్ కుమార్ రెడ్డి హితవుపలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కోటపల్లి బాబురెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, మల్లెలరెడ్డి భాష, లడ్డు జాఫర్, ఖాజా, అతిక షఫీ, చాన్ భాష, కోటపల్లి శ్రీనాథ్ రెడ్డి, కంచిసూరిపురం రామ్మూర్తి, బి.చంద్రమ్మ, సుబ్బయ్య, మహమ్మద్ పిర్, అవిద్, స్పోర్ట్స్ మల్లీ పాల్గొన్నారు.

## హెూంశాఖ మంత్రిని కలిసిన చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట, మేజర్ న్యూస్ గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితని మర్యాద పూర్వకంగా కలిసి రాజంపేట తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం నందు పలు రకాల లా అండ్ ఆర్డర్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలపగా సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు.

## లోక్ అదాలత్ ద్వారా శాంతియుతంగా కేసులు పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి భార్గవి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : ఎన్నో ఏళ్లుగా వివిధ కారణాలవల్ల పెండింగ్‌లో ఉన్న కేసులన్నీ లోక్ అదాలత్ ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా ప్రజలు, కక్షిదారులు శాంతియుతంగా తమ కేసులు పరిష్కరించుకోవాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి భార్గవి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణం లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణం నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి భార్గవి మాట్లాడుతూ చాలామంది కక్షిదారులు కేసులు ఏళ్ల తరబడి నడుస్తున్న కేసులతో తమకు న్యాయం జరగడం లేదని బాధపడుతున్నారని తెలిపారు. అటువంటివారు గొడవలు, కక్షలు అన్ని మర్చిపోయి శాంతియుతంగా రాజీ పద్ధతిన లోకదాలత్ కార్యక్రమంలో తమ కేసులు పరిష్కరించుకోవడం ఉత్తమం అన్నారు. ఈ మేరకు అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొని లోక్ అదాలత్ కార్యక్రమంలో ఇరువర్గాల వారు రాజీ పద్ధతిన తమ కేసులు పరిష్కరించుకున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లక్ష్మయ్య, ఏపీపీ వీరాంజనేయులు, ఏజీపీ జాకీర్ హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవగుడి నారాయణరెడ్డి, సెక్రటరీ మురళీధర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామమోహన్, సూర్య పెద్ది రాజు, ఓబులేసు, నాగార్జున రెడ్డి, కొత్తమాస్ భాస్కర్ బాబు, అక్షయ రెడ్డి, మహేశ్వరి, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పై ర్యాలీ, అవగాహన



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పురపాలక పరిధిలో సంజీవనగర్ నందు డయేరియా కాంపెయిన్, సీజనల్ వ్యాధుల గురించి శనివారం ర్యాలీ, అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతు రెండు నెలలు అనగా జూలై 1వ తేది నుండి ఆగష్టు 31 వ తేది వరకు స్టాప్ డయేరియా క్యాంపైన్ జరుగుతుందని 5సంవత్సరముల లోపల పిల్లలను గుర్తించి వారికి డయేరియా ఏమైన వుందేమో చూసి వారికి ఒ ఆర్ ఎస్ పాకెట్ మరియు జింక్ మాత్రలు వాడాలని, పిల్లలలో డయేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, పిల్లలలో ఎక్కువగా డయేరియా కేసులు వుంటే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని తల్లిదండ్రులందరు తమ పిల్లలకు బేదులు వుంటే మా సిబ్బందికి చెప్పాలని అలాగే సీజనల్ వ్యాధుల గురించివివరిస్తూ ప్రస్తుతం వర్షాకాలం కావున నీరు నిల్వ వుండటం వలన దోమలు ఎక్కువగా వుంటాయని వాటి వలన మలేరియా, డెంగు వ్యాధులు వస్తాయి కావున నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని, దోమలు కుట్టకుండ దోమ తెరలు, రేపలంట్స్ వాడాలని, జ్వరం వస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేసుకొని తగిన చికిత్స తీసుకొని ఆరోగ్యంగా వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ దినేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వెంకటరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభా రాణి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సి ఓ లు సుబ్బారెడ్డి, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్‌ల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి వినతిపత్రం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నియోజక వర్గంలోని ఆయా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు తమ సమస్యలు పరిష్కరించాలని నియోజకవర్గ ఎంఎల్ఏ చదిపిరాళ్ళ ఆది నారాయణ రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొదటగా ఆంధ్రప్రదేశ్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ వారు జమ్మలమడుగు నియోజకవర్గ ఎంఎల్ఏగా గెలిచిన చదిపిరాళ్ళ ఆది నారాయణ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలం నుంచి కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లు విధులు నిర్వహిస్తున్న తమ ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని గత ప్రభుత్వ నాయకులు చెప్పారే గాని ఇప్పటివరకు చేయలేదని ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి తరపున గెలిచిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి తమ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యలు పరిష్కరించి తమ ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు హెల్త్ మినిస్టర్ సత్య నారాయణకి కాంటాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలను వివరించి సమస్యల పరిష్కారం చేసేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు రాణిలక్ష్మి, స్వర్ణ,సుబ్బమ్మ , జ్యోతి, సుధ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

మొదటి అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు బెంచ్ నందు జరి పారు. సిద్దవటం కోర్టుకు సంబంధించిన కేసులు బద్వేలు జ్యూడిషియల్ మేజి స్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు బెంచ్ నందు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జి. శ్రీదేవి అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కక్షి దారులను కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్. వెంకటేశ్వరరావు, గౌరవ నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దినబాబు, గౌరవ ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు, గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.ప్రవీణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి కే.ప్రత్యూష కుమారి, ఎక్సైజ్ కోర్టు జడ్జ్ జె.హేమ స్రవంతి, గౌరవ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.నందిని, గౌరవ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.భార్గవి, జి. గుర్రప్ప, బార్ ప్రెసిడెంట్ కడప, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా 2190 కేసులు పరిసారం**

గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టు నందు ఉన్న ఎంవిఓపి నంబర్:415/2019 కేసు నందు రూ.49,00,000మొత్తమునకు వాది అయిన జే.అమ్మని, ఇతరులు ప్రతివాది అయిన బజాజ్ అలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ కాబడినారు. ఈ కేసులో వాది తరపున న్యాయవాది జీవి చలపతి, ప్రతి వాది తరపున న్యాయవాది డి.రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగినది. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందులకు గాను న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్య అధికారులకు, పత్రికా సిబ్బందికి, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, రవాణాశాఖ అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాల తనిఖీ



తొండూరు, మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం తొండూరులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను శనివారం వైద్యాధికారి డాక్టర్ రేష్మా గురుకుల వసతి గృహం తమ సిబ్బందితో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహం యందు విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి గూర్చి ఆరా తీశారు. అలాగే మరుగు దొడ్లు,వంట గదులను విశ్రాంతి గదులను మరియు వంటశాల ప్రదేశాలను,మంచి నీటి వసతులను పరిశీలించారు పరిశుభ్రత విషయంలో చర్యలు చేపట్టాలని ఆరోగ్య సమస్య ఉంటే ఆసుపత్రికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య ఆరోగ్య సిబ్బంది హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుంది

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులలో మానసిక,శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. స్కౌట్ సర్టిఫికెట్ కలవారికి విద్యా ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, గైడ్ కెప్టెన్ హేమలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## లా సెట్ లో సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రస్థాయిలో జరిగిన లా సెట్ ఫలితాల్లో 39 ర్యాంకు సాధించి తన సత్తా చాటిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై. నరసింహ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు .అలాగే చరిత్ర అధ్యాపకులు యస్. మస్తాన్ సాహెబ్ ఎస్. యాస్మిన్ ఎస్సార్ హెచ్ ఈ సి గ్రూపు నందు 1000కి 930 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చిందని తెలిపారు .కళాశాల లోని ఇతర అధ్యాపకులు కె, ప్రసాద్ వర్మ, చందర్ రాజు, రాజేశ్వరి, లక్ష్మీదేవి, లీలావతి, వెంకటసుబ్బమ్మ, పుల్లమ్మ రాజు, విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## దేవస్థానం అభివృద్ధికి కృషి చేయండి



వేంపల్లె, మేజర్‌న్యూస్: గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి అన్నారు. శనివారం గండి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన వెంకట సుబ్బయ్యను బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ లు కలిశారు. అనంతరం శాలువతో సత్కరించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడం, నిత్యాన్నదానంలో భక్తుల సంఖ్య పెంచి స్వామి వారి ప్రసాదం అందేలా దృష్టి సారించాలన్నారు. అలాగే దేవస్థానం నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కేసరిస్వామి, నాగరాజా, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోల సేవలు మరువలేనివి

## తాహసిల్దార్ బ్రహ్మయ్య



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:తంబళ్లపల్లె మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే వీఆర్ఓల సంఘం అధ్యక్షుడు పూజారి వెంకటరమణ, ఆఫీస్ సబార్డినేట్ రామకృష్ణలు చేసిన సేవలు అనర్వచనీయమని తాహసిల్దార్ బ్రహ్మయ్య కొనియాడారు. శనివారం తాహసిల్దార్ కార్యాలయంలో పూజారి వెంకటరమణ, రామకృష్ణల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మండలంలో పూజారి వెంకటరమణ వీఆర్ఏగా పదోన్నతి తో వీఆర్వోగా అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీగా రైతుల రెవిన్యూ సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులకు తల్లో నాలుకల వ్యవహరించి దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించి ప్రశంసలు అందుకున్నట్లు ప్రశంసించారు. వీఆర్వోల సంఘం అధ్యక్షుడుగా సాటి వీఆర్వోల సమస్యల పరిష్కారంతోపాటు వారికి అండగా నిలబడి ఆదర్శ వంతుడయ్యాడని ప్రశంసించారు. అనంతరం తాహసిల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ ఏవో ఆనంద్ కుమార్, వీఆర్వోలు, వీఆర్ఏలు పూజారి వెంకటరమణ, రామకృష్ణ దంపతుల ను పూలమాలలు, దుశ్యాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం కార్యదర్శి రమణ, వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు నాగేశ్వర, సర్వేయర్లు అల్తాఫ్, గణేష్, కంప్యూటర్ ఆపరేటర్ కిషోర్, వీఆర్వోలు బద్ర, శ్రీనివాసులు, మంజునాథ్, శ్రీరాములు, విశ్వం భరదరనాయుడు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బధిర వికలాంగుల స్ఫూర్తిప్రధాత హెలెన్ కెల్లర్ స్మారకోత్సవం

## హెలెన్ కెల్లర్ స్మారకార్థం దివ్యాంగులకు విశ్రాంత టెలికం డీఈ సుబ్బారావు వాటర్ క్యాన్ల వితరణ.





పులివెందుల, మేజర్ న్యూస్ : బదిర వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ స్మారకోత్సవాలను పురస్కరించుకుని, ముద్దనూరురోడ్‌లోని వికలాం గుల కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ఆయన నిరుపేద దివ్యాంగులకు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. అంతకుమునువు వారు హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించి, జ్ఞాపకార్ధ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా పెద్దకుడాల గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి కృష్ణమూర్తి దివ్యాంగులకు ఆర్ధిక సాయం అందించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులుఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ,1880లో అమెరికాలో జన్మించిన హెలెన్ కెల్లర్ అంధురాలు, బధిరురాలు అయినప్పటికీ అచంచలమైన ఆత్మవిశ్వాసంతో అత్యున్నత స్థాయికి ఎదిగి, ప్రపంచంలోనే మొట్టమొదటి దివ్యాంగ గ్రాడ్యుయేట్‌గా ఘనత వహించారని, ప్రతియేటా ఆమె స్మారకార్థం జూన్ మాసంలో ప్రపంచవ్యాప్తంగా అంధ,బధిర వికలాంగులకు సేవాకార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, వెల్ నెస్ హెల్త్ ప్రోగ్రాం ఆర్గనైజర్లు వాసు, కాల్వ ఆశ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి మంచి సేవలు

## ఎన్జీవో అధ్యక్షులు రఘురామిరెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన రాజుపాళెం గ్రామ పంచాయతి కార్యదర్శి విజయలక్ష్మి దేవి పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శనివారం మండల పరిషత్ సభా భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎన్జీవో అధ్యక్షులు జేఏసీ చైర్మన్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు. పంచాయతికార్యదర్శి విజయలక్ష్మి దేవి గ్రామాల అభివృద్ధికి ఇన్నాళ్లుగా అందించిన సేవలను కొనియాడారు.ఉద్యోగ రీత్యా పదవి విరమణ చెందడం సహజమేనని ప్రజలకు గుర్తుండిపోయే పనులు చేయడం, ఎల్లప్పుడూ కార్యాలయంలో అందుబాటులో ఉండి తమ ఉద్యోగ బాధ్యతలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఈవోపీఆర్‌డిలు షాకిర్ అలీ ఖాన్, రాధాకృష్ణవేణి పదవి విరమణ చెందిన పంచాయతి కార్యదర్శి విజయలక్ష్మి దేవి సన్మాన సభలో పాల్గొని ప్రశంసించారు.అనంతరం పంచాయతికార్యదర్శికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతికార్యదర్శులు మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# జూలై1,2 తేదీలలో సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జి.శివకుమార్




బద్వేలు మేజర్‌న్యూస్: జులై 1.2 తేదీలలో కడప నగరంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ తెలిపారు.శనివారం బద్వేలు టౌన్ సుందరయ్య భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బద్వేలు పట్టణ కార్యదర్శి కె.శీనులతో కలిసి వారు మాట్లాడుతూ రెండు రోజులపాటు కడప నగరంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణా తరగతులకు శాఖ కార్యదర్శులు మండల కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నారని రెండు రోజులు పాటు జరిగే క్లాసులలో ఒకటవ తేదీన క్లాసులు బోధించడానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కందారపు మురళి పాల్గొంటారని 2వ తేదీన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎమ్.ఏ.గపూర్ సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్, జి.చంద్రశేఖర్ పాల్గొంటారని వారు తెలిపారు.లోక్ సభ స్పీకర్ విషయంలో వైసీపీ పార్టీ వ్యవహరించిన తీరు సరైనది కాదని లౌకికవాదానికి తిలోదకాలు ఇచ్చి మతతత్వ బిజెపి కూటమికి మద్దతు తెలపడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇండియా కూటమితో పోరాటం చేసి ఓడిపోయి అదే కూటమి ప్రతిపాదించిన స్పీకర్ కు మద్దతు తెలపటం దుర్మార్గమని ఇటువంటి నిర్ణయాలు మత ఉన్మాద శక్తులు పెట్రేగి పోవటానికి దోహదం చేస్తాయని వారు విమర్శించారు,అనాదిగ వస్తున్న పద్ధతులను విస్మరించి ఎన్డీఏ కూటమి ప్రోటేం స్పీకర్ విషయంలో వ్యవహరించటం సరైన పద్ధతి కాదని విమర్శించారు, ఇటువంటి పద్ధతులు లౌకికవాద ప్రజాస్వామ్య దేశానికి హానికరమని వారు పేర్కొన్నారు వైసీపీ అవలంబించిన తీరు వారి దివాలా కోరు రాజకీయంగ పరిగణిస్తున్నామని ఇటువంటి చర్యలను సిపిఎంగా వ్యతిరేకిస్తు న్నామని వారు పేర్కొన్నారు.సిపిఎం నాయకులు ముడియం చిన్ని యు.ఆంజనేయులు మోక్షమ్మ కైరున్ బీ.రామలక్ష్మమ్మ బాలమ్మ, బాబు, గంప సుబ్బరాయుడు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధిపై జాగ్రత్తలు తీసుకోవాలి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రస్తుత సీజన్ లో అతిసార వ్యాధిపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తాళ్లపల్లి పిహెచ్‌సి హెచ్‌ఇ షఫిఉన్నిషా బేగం సూచించారు. శనివారం స్థానిక హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు చేతులు పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. అలాగే ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే సమీప ఏఎన్ఎంలను సంప్రదించి సరైన చికిత్స పొందాలన్నారు. వ్యాధులు దరిచేరకుండా ఉండేందుకు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని వెల్లడించారు. అనంతరం సిహెచ్‌ఓ వెంకటరత్నం దోమల నియంత్రణకు తగిన సలహాలు సూచనలు చేశారు. వాటి ద్వారా వచ్చే వ్యాధి లక్షణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోవిందు, ఉపాధ్యాయురాలు శ్రీవాణి, హెల్త్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, సిహెచ్‌ఓ రాణి, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశా తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్నకు ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకాల్లో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో గోవింద నామస్మరణకు మారుమోగాయి. వాటిలో భా గంగాసాయం సంధ్య వేళ శ్రీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా ప్రస్తుత వర్షాకాలములో నీటి కాలుష్యము ద్వారా ప్రభలు అంటురోగుముల పట్ల ప్రజలందరూ అప్రమత్తముగా ఉండాలని తెలియజేస్తూ పట్టణములో సీజనల్ వ్యాధులు, జాతీయ కీటకాల వల్ల వచ్చు వ్యాధుల దృష్ట్యా ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత మరియు ఇంటిని, పరిసరాలను శుభ్రముగా ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. పురపాలక సంఘ తరపున పట్టణంలో మంచినీటి పైపులైను మరమ్మత్తులు, రెగ్యులర్ త్రాగునీటి క్లోరినేషన్ చేయు చర్యలను సంబంధిత అధికారులు రెగ్యులర్ చేపట్టవలసినదిగా తెలయజేయడమైనది. పట్టణములోని ప్రజలు సీజనల్ వ్యాధులు పరముగా మరియు పైపులైన్లు మరమ్మత్తులు, కలుషిత నీరు, ఆపరిశుభ్రత పరిసరాలను మరి ఏ ఇతర సంబంధించిన ఫిర్యాదుల కొరకు పురపాలక సంఘము నందు కంట్రోల్ రూము ఏర్పాటు చేయడమైనది మరియు 24/7 సంబంధిత సిబ్బందిని నియమించడమైనది. కావున పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధులపై ఎలాంటి ఫిర్యాదులను నమోదు చేయుటకు ఏర్పాటు చేసిన ఫోన్ నెం. 08568-295020 మరియు వాట్సాప్ ద్వారా సెల్ నెం. 7093917530 ఏ సమయములోనైనా ఫిర్యాదు చేసిన పురపాలక సిబ్బంది అందుబాటులో ఉండి సత్వర చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

# యోగివేమన యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ రాజీనామా

కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య రాజీనామా చేశారు. రిజిస్ట్రార్ రాజీనామాను వీసీ ఆమోదం తెలిపారు. అనంతరం వైవియు వీసీ ఆచార్య సుధాకర్ శనివారం సాయంత్రం రాజీనామా చేశారు. ఈ సమాచారాన్ని ఉన్నత విద్యా మండలి కార్యదర్శికి పంపారు. ఈ సందర్భంగా ఇన్చార్జీ రిజిస్ట్రార్‌గా వైవియు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డికి వారు నియామక పత్రం అందజేశారు. ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. వివిధ విశ్వవిద్యాలయాలకు డిప్యూటేషన్ పై వెళ్లిన యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు ఇ.సి. సురేంద్రనాథ్ రెడ్డి, ఆచార్య రామచంద్రారెడ్డి శనివారం తన మాతృ సంస్థ అయిన వైవియూలో జాయిన్ అయ్యారు.

## బత్తిన అశోక్‌కు వైవీయూ డాక్టరేట్



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయం కామర్స్ విభాగ పరిశోధకులు బత్తిన అశోక్ కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. విశ్వవిద్యాలయం కామర్స్ శాఖ సహ ఆచార్యులు డా.జి.హరినాథ్ పరవేక్షణలో "పర్ఫార్మెన్స్ అనాల సిస్ ఆఫ్ ఇండియన్ మ్యూచువల్ ఫండ్స్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీం (ఈఎల్ఎస్ఎస్) అనే అంశం పైన పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంధాన్ని బత్తిన అశోక్ విశ్వవిద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పించారు. వైవియు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకంలో నిర్మితులైన నిపుణుల బృందం పరిశోధకుడు అశోక్ రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధృవీకరించారు. పరిశోధకుడు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈ మేరకు బత్తిన అశోక్ కు డాక్టర్ ప్రొసీడింగ్స్ ను వైవియూ పరీక్ష నిర్వహణ అధికారి డాక్టర్ నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ ను వైవియూ కులసచివుల ఆచార్య వెంకట సుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ్ రెడ్డి, కామర్స్ విభాగ అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు అభినందించారు.

## వెన్నెల రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం

### రూ.3 లక్షల ఆస్తి నష్టం



మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : మదనపల్లె బైపాస్ రోడ్డు లోని వెన్నెల రెస్టారెంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు మూడు లక్షలు ఆస్తి నష్టం వాటిల్లింది. మదనపల్లె అగ్నిమాపక అధికారి శివప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మదనపల్లె కొండామరి పల్లి పంచాయతీలోని బైపాస్ రోడ్డులో శనివారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడడం వల్ల అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిందని తెలియడంతో వెంటనే సిబ్బందితో వెళ్లి మంటలను అదుపు చేశా మన్నారు. అప్పటికే ప్రమాదానికి ఏసీ బెడ్ రూముల్లోని సుమారు మూడు లక్షలకు పైగా విలువచేసే ఫర్నిచర్ కాలి పోయిందని శివప్ప తెలిపారు. సకాలంలో అధికారులు స్పందించి మంటలను అదుపు చేయడంతో మరో ఐదు లెక్కల రూపాయల విలువైన ఆస్తిని అగ్నికి అహుతి కాకుండా కాపాడినట్లు తెలిపారు

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయ సేవలు..

కమలాపురం మేజర్‌న్యూస్ : లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయ సేవలు పొందడంతో పాటు కేసులను సైతం సత్వరం పరిష్కారం చేసుకోవచ్చని కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎన్.లావణ్య తెలిపారు. శనివారం జరిగిన నేషనల్ లోక్ అదాలత్లో భాగంగా స్థానిక కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇరువర్గాలు రాజీ ధోరణిలో ఉన్న 74 కేసులు పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ఇందులో 364 క్రిమినల్, 6 సివిల్, 4 బ్యాంక్ కేసులు పరిష్కారం అయినట్లు వారు తెలిపారు. కాగా మెజిస్ట్రేట్ కక్షిదారులను చేతులు కలిపి రాజీ చేయించారు. అనంతరం వారిని ఉద్దేశించి మెజిస్ట్రేట్ లావణ్య మాట్లాడుతూ లోక్ అదాలత్లో పైసా ఖర్చు లేకుండా కేసులను సత్వరం పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీ ధోరణిలో ఉన్న కేసులను లోక్ అదాలత్లో పరిష్కరించుకుంటే తర్వాత పై కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉండదన్నారు. ముఖ్యంగా సమస్యలున్నవారు కక్షిదారులు కక్ష్యలు, కార్పణ్యాలకు వెళ్లకుండా గ్రామ పెద్దల ఎదుట తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. లేని పక్షంలో పోలీసులు, కోర్టు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం మంచిదన్నారు. రాజీ మార్గం.. రాజ మార్గం అని కక్షిదారులు రాజీ ధోరణికి వచ్చి తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అరవింద ప్రసాద్ పుష్పరాజు గురవయ్య నారాయణరెడ్డి మహేశ్వర్ రెడ్డి ఉదయ్ కుమార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి ఇసుక తోలితే కఠిన చర్యలు

### వల్లూరు సబ్ ఇన్‌స్పెక్టర్ కత్తి వెంకటరమణ



వల్లూరు, మేజర్‌న్యూస్ : అక్రమంగా మట్టి ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకటరమణ అన్నారు, ఈ సందర్భంగా విలేకరులతో ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలోని చెరువుకింద పల్లె సమీపాన పాపాగ్ని నది నుంచి అక్రమంగా ఇసుక తోలుతున్నట్టు తెలుసుకొని ఇసుక తరలించకుండా జెసిబి ద్వారా వాహనాల దారులన్నీ గుంతలు తీపించామన్నారు, అక్రమంగా ఇసుక తోలడం చట్టపరంగా నేరమని అన్నారు, వల్లూరు మండలంలో చెరువుకిందపల్లె, పుత్తచిన్నయ్య పల్లి, కొప్పోలి గ్రామాలపై నిఘా పెట్టడం జరిగిందన్నారు, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించి అక్రమంగా మట్టి ఇసుక రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు..

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

### హోం మంత్రితో ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి కొరకు సహకరించాలని పలు శాఖల మంత్రులతో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్ రెడ్డి కోరారు, శనివారం పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రాష్ట్రనికి చెందిన వివిధ శాఖల మంత్రులను విజయవాడలోని మంత్రుల క్యాంపు కార్యాలయంలో మంత్రులు సత్యకుమార్, హోంమంత్రి అనిత, మంత్రి నారాయణ, ఇరిగేషన్ మంత్రి రామనాయుడులను మర్యాదపూర్వకంగా కలిశారు, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి సహకరిం చాలని మంత్రు లను ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కోరినట్లు ఆయన తెలిపారు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు, ప్రభుత్వం అందినుస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని చెప్పారు, ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, మౌళిక వసతులకు పెద్దపీట వేస్తామన్నారు, ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానన్నారు..

## ఐటిఐ లో ప్రవేశానికి రిజిస్టర్ చేసుకోండి

### ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి

ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె లోని శ్రీ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐలో చేరగోరిన అభ్యర్థులు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2026 విద్యా సంవత్సరానికిగాను ఐటిఐ లోని ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్స్ వన్ సివిల్ కోర్సులకు 10వ తరగతి పాస్ లేదా ఇంటర్మీడియట్ పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఐటిఐ ఏపీ గవర్నమెంట్ ఇన్ అనే పోర్టర్ లో తమ పేర్లతోపాటు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జూలై 24 తేదీ లోపు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్మిషన్లకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూలై 24 వతేదీ లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ఐటిఐ లో అడ్మిషన్ పొంది సాంకేతిక రంగంలో ఉన్నతమైన జీవితాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## జూలై 1,2, తేదిల్లో కడపలో సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు

### జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



కడప ఎర్రముక్కపల్లె, మేజర్ న్యూస్: వచ్చే నెల 1, 2 తేదీలు, సోమ, మంగళవారాల్లో కడప స్థానిక ఎర్రముక్కపల్లె, వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ పక్కన ఉన్న, ఉపాధ్యాయ భవనం మీటింగ్ హాల్ నందు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం. కడప జిల్లా కమిటీ పరిధిలోని ముఖ్య కార్యకర్తల "రాజకీయ పాఠశాల" నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ తెలిపారు. ఈ క్లాసులకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎం.ఏ.గఫూర్ , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కందారం మురళిలు హాజరై క్లాసులు బోధిస్తారని తెలిపారు. ఈ క్లాసుల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ.ఎన్.సుబ్బమ్మ, ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జి.శివకుమార్, కే.శ్రీనివాసు రెడ్డి, వి.అన్వేష్, బి.దస్త గిరి రెడ్డి, కే.సత్యనారాయణ, రాజా, లక్ష్మి, శ్రీను, విద్యార్థి, యువజన, కార్మిక, మహిళ, సంఘాల నాయకు లు సుమారు వంద మంది కార్యకర్తలు పాల్గొంటారని అన్నారు.

## శ్రీరాముల రెడ్డి సేవలు మరవలేనివి



నందలూరు, మేజర్‌న్యూస్: మండలం లోని చింతకాయల పల్లె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీరాముల రెడ్డి సేవలు ఎనలేని వని ఎంఈఓ లు నాగయ్య, అనంతకృష్ణ లు పేర్కొన్నారు. శనివారం పదవీ విరమణ చేసిన శ్రీరాములు రెడ్డిని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఉపాధ్యాయులు ఆయనకు ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు నాగయ్య, ఆనంతకృష్ణ మాట్లాడుతూ శ్రీ రాముల రెడ్డి వృత్తి పట్ల అంకిత భావం తో పని చేశారని అతను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మహంకాలయ్య, షేక్ రౌఫ్ బాష, లీలా కృష్ణయ్య, కృపానందం, మహేష్ బాబు, వెంకట సుబ్బయ్య, కె.రమేష్ జోషి, హరినాధ్, మండలం లోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 19 కేసులు పరిష్కారం..



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ ద్వారా 19 కేసులు పరిష్కారమయ్యాయి. జాతీయ లోక్ అదాలత్ ఇంచార్జ్ జడ్జి శిరీష ఆధ్వర్యంలో 14 క్రిమినల్ కేసులు, ఐదు సివిల్ కేసులు పరిష్కారం తోపాటు సెటిల్మెంట్ ద్వారా రూ 24,64,576. రికవరీ జరిగినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, ఏపీపీ రామకృష్ణ, అడ్వకేట్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణ కేసులో ఒకరిపై కేసు నమోదు

చిన్నమండెం, మేజర్‌న్యూస్ : మండలంలోని దిగువ గట్టివీడు గ్రామంలో శుక్రవారం జరిగిన భూమి తగాదులు శనివారం ఎస్సై రమేష్ బాబు పాపా రావు పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దిగువ గొట్టి వీడు సర్పంచి వెంకటరమణ అతని సోదరుడు శ్రీరాములు పై గన్ తుపాకీతో కాల్చి చంపుతానని బెదిరించి శ్రీరాములు తలపై గాయపరిచిన పాపారావు పోలీ సులు అదుపులో తీసుకొని తన వద్దనున్న తుపాకిని స్వాధీన పరుచుకుని అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

# తుమ్మకొండలో విజృంభిస్తున్న కామెర్లు

### ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంపై డిఎంహెచ్ఓకు ఫిర్యాదు

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం తుమ్మకొండ గ్రామ పంచాయతీలో కామెర్ల వ్యాధి విజృంభిస్తూ ఉంది దాదాపు గ్రామంలో 70 నుండి 80 మందికి ఈ వ్యాధి సోకినట్లు సమాచారము కానీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం ఆ గ్రామం పాలిట శాపంగా పరిమళిస్తుందని చెప్పవచ్చు చిట్వేలి మండలం తుమ్మకొండ పంచాయితీలో ప్రజలు ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతూ ఉంటే వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడు తున్నది వ్యాధి రాకమునుపు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండలంలో ప్రజలలో పరిసరాల పరిశుభ్రత కలుషితమైన నీటిని తాగడం వంటి అనేక జాగ్రత్తల గురించి ముందస్తుగా వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి ప్రజలకు అవగాహన కల్పించి ఉండి ఉంటే ఈ గ్రామంలో ఇంత భారీ సంఖ్యలో కేసులు ఉండేవి కావు దాదాపు ప్రైవేటు హాస్పిటల్స్ వైపు ప్రజలు పరిగెడుతున్నారే కానీ ప్రభుత్వ వైద్యశాలల దగ్గరికి వెళ్లకపోవడం అక్కడ వైద్యాధికారుల పనితీరును అంచనా వేయవచ్చు ప్రభుత్వ వైద్య అధికారులు హాస్పిటల్ లో ప్రజలకు సరిగా అందుబాటులో ఉండడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు చిట్వేలి ప్రభుత్వ వైద్య అధికారులు వివరణ అడగగా తుమ్మ కొండలో గత ఐదు రోజుల నుంచి అక్కడ ప్రభుత్వ వైద్య సిబ్బంది ముమ్మరంగా వైద్యాన్ని అందిస్తూ ఉన్నారని ఇక్కడ పరిస్థితి బాగానే ఉందని తెలియజేయడం జరిగింది కానీ సాక్షాత్తు అన్న అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ డీఎంహెచ్ఓ కు ఫిర్యాదు చేయడం జరిగింది ఏదిఏమైనాప్పటికీ ప్రభుత్వ వైద్య సిబ్బందితోపాటు మండల పంచాయతీ విస్తరణ అధికారి మరియు అభివృద్ధి అధికారి తదితరులు కూడా ఈ గ్రామం పైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి జాండీస్ తో ఇబ్బంది పడుతున్నారని జిల్లా స్థాయి నాయకులు చొరవ చూపిస్తే కానీ అధికార యంత్రాంగం కదలకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది కనీసం పత్రికలకు కూడా తెలియజేయకపోవడం ఆరోగ్యాధికారులపై విమర్శలు తీవ్ర స్థాయిలో వస్తున్నాయి.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలుడికి అంత్యక్రియలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు 4 సంవత్సరాలబాబు రెడ్డి అనే చిన్నారి బాలుడు మరణించగా అంత్య క్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ,సుమన్ బాబు,సురేష్ ,శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే సంప్రదించాలని కోరారు.

## ఏపియన్ జీవో నాయకునికి సన్మానం



ఖాజీపేట మేజర్ న్యూస్ మైదుకూరు తాలూకా ఏపి యన్జీవో అసోసియేషన్లోలో సంబటూరు చెంద్రాయుడు తాలూకా సంయుక్త కార్యదర్శిగా (జాయింట్ సెక్రటరీ ) గా పనిచేస్తున్నారు, ప్రస్తుతం ఆర్ఇఎస్ జూనియర్ కాలేజీ ఖాజీపేట యందు ఉద్యోగం చేస్తూ పదవి విరమణ కార్యక్రమంలో భాగంగా అందరి మన్నలను పొందారని ఏపియన్జీవో అసోసి యేషన్ మైదుకూరు తాలూకా ప్రసిడెంట్ గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య కోశాధికారి లక్కినేని బాబు పేర్కొన్నారు. ఖాజీపేట జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంబటూరు చెంద్రాయుడు గురించి మైదుకూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శు లు చంద్రామౌళి, రాఘవయ్య లు మాట్లాడుతూ యన్జిఓ అసోసియేషన్ తరుపున ఉద్యోగులకు అవసరమైన మేరకు సహాయా సహకరాలు అందించాడని వారు తెలియజేశారు. అసోసి యేషన్ కార్యక్రమా లలో భాగంగా ముందు ఉండేవాడని వారు చెంద్రాయుడు సేవలను కొనియాడారు. అనంతరం సంబటూరు చెంద్రాయుడు ను పూల మాలలతో, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఏపియన్జీవో జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, స్టేట్ వైస్ ప్రసిడెంట్ వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి రవికుమార్, కోశాధికారి నిత్య పూజయ్య, పద్మనాభం, నాగలక్ష్మిరెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డి, అడ్మినిట్రేటర్ ఆఫీసర్( ఏఓ )వెంకటరెడ్డి, లెక్చరర్స్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, చెంద్రాయుడు బంధువులు, స్నేహితులు, శ్రేయోభి లాషులు, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేశాడు న్యాయం చేయండి

### ఓ మహిళ వేడుకోలు



కడప ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్: ఒక వ్యక్తి తనను నమ్మించి మోసం చేశాడని అనంతపురం సుగాలి తాండాకు చెందిన చిన్నమ్మ అనే హెడ్ నర్సు అధికా రుల ను వేడుకున్నారు శనివారం నగరంలోని స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఆవేదన వ్యక్తంచేశారు తాను చెన్నూరు లో నర్సుగా పని చేసి 2012లో కమలాపురానికి బదిలీ అయ్యాక డాక్టర్ చెన్న కిష్ట అనే వ్యక్తి తనతో పరిచయం ఏర్పరచుకొని సన్నిహి తంగా వుంటూ తనకు భార్య ఉన్న ఆమె ప్రస్తుతం తన దగ్గర లేదని ఇక రాదని మాయ మాటలు చెప్పి 2013 లో తిరుపతి లో తనను వివాహం చేసుకున్నాడని ఆమె తెలిపారు ఇంత కాలం తనతో సహజీవనం చేశారని, వయసు ఉన్నప్పుడు తనను వాడుకొని ఆరు నెలల క్రితం వదిలేసి అనాధను చేశాడని వాపోయింది పెళ్లికి సంబంధించిన ఆధారాలు తన ఉన్నాయని చెప్పారు ప్రస్తుతం అతను డిప్యూటీ డీఎంహెచ్ఓగా పనిచేస్తున్నాడని తెలిపారు తాను ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నానని తన జీవితాన్ని నాశనం చేసిన అతని నుంచి ఆరోగ్య, ఆర్థిక భద్రత కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు

## టిడిపి నాయకుడు సురేంద్ర రెడ్డిని పరామర్శించిన మండిపల్లి



రామాపురం మేజర్ న్యూస్: మండలం లోని చిట్లూరు గ్రామం ముసల్ రెడ్డి గారి పల్లి కు చెందిన టిడిపి నాయకుడు గాలివిటీ సురేంద్ర రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్న సందర్భంగా శనివారం రాత్రి మంత్రివర్యులు రవాణా శాఖ మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంత్రిగా ఉండి కూడా ఒక గ్రామ నాయకునీ మూడుసార్లు పరామర్శించడంతో సురేందర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు ఆయన వెంట టిడిపి నాయకులు ఆగ్రో స్ వెంకట రామిరెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి, సహదేవరెడ్డి, దేవదర్శన్‌రెడ్డి, యోగాం జల్ రెడ్డి, అంజనా రెడ్డి, రామకృష్ణ గౌడ్, ప్రభాకర్ ఓబులేసు, డీలర్ రమేష్, మాజీ సర్పంచ్ వెంకటరమణ నాయకులు పాల్గొన్నారు.

## వక్కి లేరులో కంపచెట్లు తొలగింపు



ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఖాజీపేటలోని వక్కిలేరు కాలువ లో శనివారం రోజున మైనర్ ఇరిగేషన్ కేసీ కెనాల్ అధికారులు మరియు ఖాజీపేట రెవెన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో జె.సి.బి ల సాయంతో కంప చెట్లను తొలగించారు అనంతరం సుంకేసుల గ్రామ ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఖాజీపేట వక్కిలేరు నుంచి సుంకేసుల గ్రామానికి దాదాపు 800 ఎకరాలకు సాగునీటి ఇబ్బందిని శాశ్వత పరిష్కారం చేయు దిశగా మైదుకూరు శాసనసభ్యులు పుట్టా.సుధాకర్ యాదవ్ ఆదేశానుసారం సంబంధిత అధికారులు కలిసి త్వరితగతిన కాలువను పూర్తి చేయటానికి శనివారం రోజున రెండు జేసీబీల సాయంతో వక్కిలేరులోని కంప చెట్లు తొలగించడం తో రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు అనంతరం అధికారులు చొరవ చూపి పనులు చేయడం పట్ల కాలవకు మరల నీళ్లు వస్తాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు పంట కాలువకు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

### – ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధా న్యత నిస్తామని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని అమ్మచెరువు మిట్ట నందు వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే విచ్చేశారని తెలుసుకున్న స్థానిక ప్రజలు తమ సమస్యలను షాజహాన్ బాషా దృష్టికి తీసుకొచ్చారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని,ఎవరికి ఏ సమస్య వచ్చినా తనను నేరుగా కలవచ్చునని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు టిడిపి ఇంచార్జ్ కంచర్ల మల్లికార్జున నాయుడు,అధ్యక్షులు డ్యాన్స్ రెడ్డెప్ప మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలన్న ఎమ్మెల్యే



యర్రగుంట్ల మేజర్ మున్సిపల్ కౌన్సిలింగ్ సమావేశం శనివారం మున్సి పల్ కార్యాలయంలో చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అత్యవ సర కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న అత్యవసర సమస్యలపై దృష్టి సారించాలని, వాటిపైన సమస్యలు ఉంటే తెలపాలని సభ్యులను కోరారు. కౌన్సిలర్ అలీ మాట్లాడుతూ రాణి వనంలో పెన్నా నది నుండి వచ్చే నీరు మూడు రోజులకు ఒకసారి మాత్రమే వదులుతున్నారని, దీని కారణంగా నీరు సరిగా అందగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభు త్వంలో 9 ఎలక్ట్రిక్ ఆటోలు కొన్నారని, అవి సరిగా పనిచేయడం లేదని అన్నారు. పైప్ లీకేజీల కారణంగా త్రాగునీరు కలుషితం అవుతున్నాయని, పైప్‌లైన్ మార్చాలని పలుమార్లు కోరిన పట్టించుకోలేదని కౌన్సిలర్లు పెన్నా రషీద్, భాస్కర్ ఆరోపిం చారు. కమిషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ ఎలక్ట్రిక్ ఆటోల రిపేరుకై మెకానిక్ పూణే నుండి రావలసి ఉండడంతో ఆలస్యం అవుతుందని సభ్యులకు తెలిపారు. ప్రతి 250 –300 ఇళ్లకు ఒక పుస్కార్టును ఏర్పాటు చేసి, పుస్కార్ట్ లు సేకరించిన చెత్తను వీధి చివరన కంపాక్ట్ వాహనం ద్వారా తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని, 20 పుష్కార్ట్ లు కొనుగోలు చేసేలా కౌన్సిల్ ఆమోదంపై ఎజెండాలో పొందుపరిచామని తెలిపారు. సమావేశంలో కౌన్సి లర్లు, మున్సిపల్ ఏఈ సురేష్,పబ్లిక్ హెల్త్ అధికారి చెన్నకేశవరెడ్డి,విద్యుత్ శాఖ ఏడి కిరణ్, ఏఈ సుబ్బారావు, మున్సిపల్ ఆర్ వో గంగిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండిపోతున్న కూరగాయ ధరలు

## ఎండలకు మాడు పగిలింది.. కూరగాయలకు కడుపు మాడిపోతుంది

## గుండెదడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు.

## సామాన్య ప్రజలకు అందని కూరగాయ ధరలు

## ప్రభుత్వం రైతు బజార్లు ఏర్పాటు చేయాలి

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : నిన్నటి వరకు ఎండలు మండిపోయాయి.. మాడు పగుల గొట్టాయి ఇప్పుడు కూరగాయల ధరలు మండిపోతున్నాయి కడుపులు మాడగొడుతున్నాయిపచ్చిమిర్చి మంట పుట్టిస్తోంది. మిగిలిన బెండ, దొండ, బీర, సొరకాయ,పచ్చిమిర్చి మంటపుట్టిస్తుంటే టమాటా స్వీట్ వార్నింగ్ ఇస్తూ దడ పుట్టిస్తోంది, మిగిలిన బెండ, దొండ, బీర, సొరకాయ, వంకాయలు కూడా షాక్ కొట్టే ధరలతో భయపెడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో కూరగాయల ధరలు కొండెక్కాయి. ఏది కొందామన్నా గుండెదడ పుట్టేలా ఉంది పరిస్థితి. సంచి నిండా కూరగాయలు తెద్దామనుకుని వెళ్లిన వాళ్లు ఆ పెరిగిన ధరలు చూసి ఉన్న డబ్బులతో చేతి బ్యాగుల్లో కూరగాయలను సర్దుకుని రావాల్సిన పరిస్థితి నెలకొంది బజార్లోకి అడుగు పెట్టగానే కూరగాయలు నోరు ఊరిస్తాయి. ముట్టుకుంటే మాత్రం షాక్ కొడతాయి. అల్లం కిలో 300 వెల్లుల్లి 150, పచ్చిమిర్చి కిలో 150 టమోటా అయితే 40 రూపాయలకు చేరుకుని ఇంకా ఎగబాకడానికి రెడీగా ఉంది. పెరిగిన ధరలతో ప్రజల హైరానా మామూలుగా లేదు.వాస్తవానికి రిటైల్ మార్కెట్ల రేట్లే జనాన్ని భయపెడుతున్నాయి. ఇక బయటి మార్కెట్లు, తోపుడు బళ్లలోఇంటిదగ్గర ఉన్న చిన్న చిన్న అంగళ్లు లో ధరలు వింటే గుండె దడ పుడుతుంది. బీరకాయ, దొండకాయ, బెండకాయ మాత్రమే కాదు బీన్స్ కూడా 80 నుంచి నూరు రూపాయల వరకు ధర పలుకుతోంది.ఇక



ఓపెన్ మార్కెట్లలో అయితే ఏ కూరగాయలు తగిలిన కిలో 50 రూపాయలు పైనే తగ్గేదే లేదంటున్నయ్, కూరగాయలన్నీ రాశులు పోసినట్లుగా ఊరిస్తున్నా ఏదీ కొనలేని పరిస్థితి ఏమీ తినలేని పరిస్థితి ఉంది. అన్నీ అర్ధ సెంచరీ ఎప్పుడో దాటేశాయి. టమోటాలుకిలో40 రూపాయలుంది, ఇక, మిర్చి 160రూపాయల మార్క్ బీరకాయ, బీన్స్, వంకాయ ఏవి కొనాలన్నా జేబులకు చిలులు తప్పడం లేదు.

# లోక్ అదాలత్‌లో 97 కేసులు పరిష్కారం

## బాధితులకు రూ. 1.26,45,586 కోట్లు అందజేత



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె కోర్టుల ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. మదనపల్లి ఏ డీజే అబ్రహం ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలతో లో మొత్తం 97 కేసులను పరిష్కరించి బాధితులకు పరిహారంగా రూ. 1.26,45,586 కోట్లు అందజేశామని ఏడిజే తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.. సివిల్ 20, పిఎల్ పి 05, సీసీ 60, సి ఏ 1, డివిసి 4, ఎన్ ఐ యాక్ట్ 7 తదితర కేసులు 97 పరిస్కారం చేశామన్నారు

# అతిసార వ్యాధి నిర్మూలనకు పరిశుభ్రత, నాణ్యమైన నీటి సరఫరాలే కీలకం

## .జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్




రాయచోటి, మేజర్‌న్యూస్ : అతిసార వ్యాధి నిర్మూలనకు పరిశుభ్రత, నాణ్యమైన నీటి సరఫరాలే కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అతిసార వ్యాధి నిర్మూలన ప్రచార కార్యక్రమం - 2024 పై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐ సి డి ఎస్, మునిసిపల్, తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.... అతిసార వ్యాధి ఇప్పటికీ దేశంలో ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉందని, భారత దేశ శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టం ప్రకారం మన దేశంలో అతిసార వ్యాధి వల్ల చనిపోయే ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో 5.8 శాతం పిల్లలు అతిసార వ్యాధి వల్ల చనిపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో... అతిసార వ్యాధిని పూర్తిగా అరికట్టడానికి విద్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, మున్సిపాలిటీ, తదితర శాఖల సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో అతిసార వ్యాధి నిర్మూలనకు తీసుకోబోయే చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఒక్కొక్క శాఖ తీసుకోవాల్సిన చర్యల గురించి వివిధ సూచనలను చేశారు. వైద్య ఆరోగ్య శాఖను ఉద్దేశించి మాట్లాడుతూ.... అతిసార వ్యాధి ఏ విధంగా వ్యాపిస్తుందో ప్రజలందరికీ తెలియపరిచేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, వ్యాధి చికిత్సకు అవసరమైన మాత్రలు, మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఐసిడిఎస్ శాఖను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు విటమిన్ మాత్రలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రులకు ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉపయోగించే నీరు సురక్షితమైనదిగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యా శాఖను ఉద్దేశించి మాట్లాడుతూ... అతిసార వ్యాధి కార్యక్రమం పై పిల్లలందరికీ అవగాహన కల్పించి పిల్లలకు ఈ వ్యాధిపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. అతి సార వ్యాధిపై ఒక వీడియోను రూపొందించి పిల్లలందరికీ చూపించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకంలో వాడే నీరు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లా లోని అన్ని నీటి సరఫరా పైప్ లైన్లలో ఎటువంటి కాలుష్యం జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ శాఖను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలోని ప్రభుత్వ భవనాలలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. మునిసిపల్ శాఖను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఆర్ ఓ ప్లాంట్లు మరియు నీటి సరఫరా పైప్ లైన్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైన పేర్కొన్న ప్రతి శాఖలోని ఒక అధికారిని నోడల్ అధికారిగా నియమించి ఈ కార్యక్రమం పై సమన్వయపరచుకొని అతిసార నిర్మూలనకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం, జూలై 1 నుంచి జూలై 31 వరకు జరగబోయే డెంగ్యూ వ్యతిరేక మాతోత్సవం పై పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో... వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా అధినేతతో పంతగాని



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ కుటుంబ సమేతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతగాని సతీమణి డాక్టర్ నీలిమ తో కలసి శనివారం ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి అనేక విషయాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. అలాగే టిడిపి అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పంతగాని కుటుంబంతో, ఆయన మామ దివంగత డాక్టర్ శివప్రసాద్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, నారా కుటుంబానికి , పంతగాని కుటుంబానికి ఉన్న అనుబంధంను గుర్తు చేసుకున్నారు. అలాగే పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న తీరును గుర్తుచేసుకుంటూ, అధినేత కుటుంబ సభ్యులతో గడిపిన క్షణాల పై నరసింహ ప్రసాద్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

